


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

మంగళవారం 23-9-2025 పేజీలు : 9

# విద్యార్థులను తీవ్రంగా కొట్టిన ఉపాధ్యాయుడు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన
- విచక్షణరహితంగా కొట్టడంతో విద్యార్థి శరీరంపై తేలిన వాతలు

జగిత్యాల, సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతిః

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చోటుచేసుకున్న ఒక దురదృష్టకర ఘటన విద్యా రంగం మొత్తాన్ని కలవరపెడుతోంది. పదవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి హోమ్ వర్క్ చేయలేదనే కారణంతో గణితశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థిని ఆఫీస్ గదిలోకి పిలిచి, ఇష్టమొచ్చినట్లు శారీరక శిక్ష విధించారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారి శారీరకంగా, మానసికంగా తీవ్రంగా బాధపడుతున్నాడని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ని ప్రశ్నించగా ఆయన నేను డిఈఓ మీటింగ్లో ఉన్నాను, మీరు ఆసుపత్రిలో చూపించండి, తరువాత నేను మాట్లాడుతాను అని సమాధానం ఇచ్చారు.

మిగతా 8లో...



# సింగరేణి కార్మికులకు దసరా బోనాంజా..

- నికర లాభాలు రూ.2,360 కోట్లు
- 34శాతం లాభాల వాటా ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కొక్కరికి సగటున రూ.1,95,610
- ఒక్కో కాంట్రాక్ట్ కార్మికుడికి రూ.5,500

**గోదావరిఖని , సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా ప్రకటించింది. సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో సింగరేణి ఉద్యోగులకు 34 శాతం లాభాల వాటా బోనస్ చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.సచివాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి నికర లాభాలను వెల్లడించారు.సింగరేణి గత ఆర్థిక సంవత్సరంలో రూ.6,394 కోట్ల నికర లాభాలు సాధించగా,దీనిలో సింగరేణి చేపట్టే కొత్త ప్రాజెక్టుల కోసం రూ.4,034 కోట్లను కేటాయించామని,మిగిలిన రూ.2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం...

మిగతా 5లో...

# సెప్టెంబర్ చివరి నాటికి ఎన్ హెచ్ 163జీ పెండింగ్ భూ బదలాయింపు పూర్తి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఎన్.హెచ్ 163 జీ భూ సేకరణ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 22:

సెప్టెంబర్ చివరి నాటికి ఎన్ హెచ్ 163జీ పెండింగ్ భూ బదలాయింపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎన్.హెచ్ 163 జీ భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంచిర్యాల - వరంగల్ గ్రీన్ ఫీల్డ్ 4 లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 37 కిమి మేర రోడ్డు నిర్మాణం జరుగనుందని, దీనికి సంబంధించి 204.4 హెక్టార్ల భూ బదలాయింపు చేయాల్సి ఉండగా 4 హెక్టార్ల భూ బదలాయింపు పెండింగ్ ఉందని, దీనిని సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని , ఆ దిశగా తహసిల్దార్ లు, రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలని, పోలీసు శాఖ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు సుమన్, కుమారస్వామి, మధుసూదన్ రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట వాసి కి అరుదైన గౌరవం

**ప్రొ. జయశంకర్ విద్యారత్న పురస్కారం అందుకున్న స్రవంతి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణానికి చెందిన యాంసాని స్రవంతి కి అరుదైన గౌరవం దక్కింది. రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి, వైద్యులకు గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణానికి చెందిన యాంసాని స్రవంతి, హుజరాబాద్ మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన చాడ దేవేంద్ర కు విద్యారంగంలో ప్రొఫెసర్ జయశంకర్ విద్యారత్న పురస్కారం లభించింది.. పెద్ద పాపయ్య పల్లి గ్రామానికి చెందిన యాళ్ల శిరీష కు రుద్రమదేవి శౌర్య పురస్కారం, ఇప్పల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గూడూరు చైతన్య రెడ్డికి పుడమిపుత్ర పురస్కారం, కందుల గ్రామానికి చెందిన కొన్ని సమ్మిరెడ్డి కి కళా రత్న పురస్కారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ చేతుల మీదుగా అందుకున్నారు.. విద్యారంగంలో విశేష కృషి చేసిన లెక్చరర్స్ కు వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ అవార్డు ఇవ్వడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

# పంటల వివరాలు తప్పనిసరి నమోదు చేసుకోవాలి

**: ఏవో సూర్యనారాయణ**



**ఇల్లందకుంట,సెప్టెంబర్22 ( ప్రజాజ్యోతి ):** వానాకాలం పంటలు సాగు చేసే రైతులు వారు పండించే పంటల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని ఇల్లందకుంట మండల ఏవో సూర్యనారాయణ తెలిపారు. మండలంలోని ప్రతి రైతులు తమ యొక్క పంట వివరాలను తమ క్లస్టర్ పరిధిలో ఉన్న ఏఈఓ ల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. వరి,పత్తి పంటలకు ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందలంటే తమ పంటల వివరాలు అక్టోబర్1 లోపు నమోదు చేసుకోవాలన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేసిన ప్రభుత్వం

**- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ప్రధాన కార్యదర్శి బి.మధు**



**రామగిరి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం మోసం చేసిందని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ప్రధాన కార్యదర్శి బి.మధు ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సింగరేణి లాభాల వాటాలో 30 వేల కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేసిందని, ఇచ్చిన హామీల నుండి కేవలం రూ.500 పెంపుతో తప్పించుకుందని విమర్శించారు. సింగరేణి సంస్థ లాభాల ప్రకటన సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు, లాభాల్లో సరైన వాటా కల్పన గురించి ఒక్క మాట కూడా లేకపోవడం దారుణమని అన్నారు. బోనస్ చట్టం ప్రకారం కనీసం 20% లాభాలను కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాల్సి ఉంటుందని, దాంతో ప్రతి కార్మికుడికి రూ.20 వేల వరకు రావాల్సిందని వారు గుర్తు చేశారు. కానీ ఎమ్మెల్యేలు, మంత్రులు తమ ప్రయోజనాల కోసం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నోరు మెదపకపోవడం తీవ్రంగా ఖండించారు. 20 నెలలు గడిచినా వేతనాలు పెంచకపోవడమే కాక, లాభాల్లోనూ సరైన వాటా ఇవ్వకపోవడం కాంట్రాక్ట్ కార్మికులలో అసంతృప్తిని పెంచుతోందని తెలిపారు. ఈనెల 12న ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు స్పందించి కాంట్రాక్ట్ కార్మికులకు సముచిత లాభాల వాటా, వేతన పెంపు కల్పించాలని, లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికీ గతంలో టీఆర్ఎస్ ఎదుర్కొన్న పరిస్థితే వస్తుందనీపేర్కొన్నారు.

# అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలి

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -22:** అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంతన్న కా సహారా అనే పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద పేద మైనారిటీ (ముస్లిం, సిక్, బుద్ధిష్టు, జైన్స్, పార్సి) లకు 50 వేల రూపాయలు, రేవంతన్న కా సహారా యోజన పథకం కింద ఫకీర్ , దూదెకులు, పేద ముస్లిం అభివృద్ధికై మోపెడ్ లు, బైకులు, ఈ-బైక్ లో కొరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు %ప్త్రిజూం:7/స్త్రశీఎఎం.ఎన్త్రస్త్ర.స్త్రశీజ.ఆఅ% ద్వారా అక్టోబర్ 6 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత పరచాలనిఅన్నారు. దరఖాస్తుదారుడి వయో పరిమితి 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఒక సంవత్సరంలో ఒకరికి మాత్రమే ఆర్థిక సహాయం ఇవ్వబడుతుందని, గత 5 సంవత్సరాల నుంచి టి.జి.ఎం.ఎఫ్.సి నుంచి ఆర్థిక సహాయం తీసుకున్నవారు అర్హులు కాదని అన్నారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు తప్పనిసరిగా 5వ తరగతి ఉత్తీర్ణత ఆ పై చదివి ఉన్నవారు అర్హులని, జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దసరా పేరుతో పండగ పేరుతో ఎమ్మెల్యే అక్రమ వసూళ్లు

**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** దసరా పండగ పేరు చెప్పుకొని రామలీల నిర్వహణకు గాను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అక్రమ వసూళ్లకు తెర లేపారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ పండగ పేర రూ. 1.15 కోట్లు వసూలు చేశారని, ఇందుకు గాను తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో బతుకమ్మ నిర్వహణ లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. బతుకమ్మ విగ్రహాలకు రంగులు వేయలేదని, లైటింగ్ ఏర్పాట్లు లేక సెల్ ఫోన్ వెలుతురులో మహిళలు ఎంగిలి పూల బతుకమ్మ ఆడారని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి స్పందించి రామలీల కోసం వసూలు చేసిన డబ్బులను ప్రతీ గ్రామానికి రూ. లక్ష చొప్పున కేటాయించి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం బతుకమ్మ ఏర్పాట్లు చేయకపోతే తామే సొంత ఖర్చులతో బతుకమ్మ పండగ నిర్వహణ చేపడుతామని అన్నారు. మానకొండూర్ మండలంలో క్వారీ వద్ద లారీ ఢీ కొని మృతి



చెందిన వ్యక్తి కుటుంబానికి పరిహారం ఇచ్చేందుకు సంబంధిత కాంట్రాక్టర్ రూ.5 లక్షలు ఎమ్మెల్యేకు ఇచ్చినట్లు తమకు సమాచారం ఉందని, అయితే ఎమ్మెల్యే మాత్రం ఆ డబ్బులను బాధిత కుటుంబానికి ఇంకా ఇవ్వలేదని ఆరోపించారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వెంటనే డబ్బులు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనం

**-అల్ఫోర్స్ విద్యాసంస్థలఅధినేత నరేందర్ రెడ్డి**

**-బతుకమ్మ విశిష్టతను చాటి చెప్పిన అల్ఫోర్స్ బతుకమ్మ మహోత్సవ్**



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి గొప్ప నిదర్శనమని పండుగ ద్వారా సమాజంలో సుఖసంతోషాలతో పాటు మహిళలకు సౌభాగ్యం సిద్ధిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డి గారితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో వైభవంగా నిర్వహించిన"అల్ఫోర్స్ బతుకమ్మ మహోత్సవ్" వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. లిప్రారంభానికి ముందు ప్రాంగణంలో అందంగా ఏర్పాటు చేసిన నవదుర్గ విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి బతుకమ్మకు పూజ చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ వైభవాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రకృతిని ఆరాధిస్తామని, ప్రకృతిలో నెలకొన్న పలు రుగ్మతులను తొలగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ సూచించారు. బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పేందుకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆకాశమే హద్దుగా వేడుకలను నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. వేడుకుల సందర్భంగా ప్రదర్శించిన పలు నృత్యాలు, కోలాటలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, శ్రేయోభిలాషులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎన్.హెచ్. హైవే నిర్మాణానికి భూ సేకరణ పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**జాతీయ రహదారుల భూ సేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),, సెప్టెంబర్ -22:** జాతీయ రహదారుల నిర్మాణానికి గడువు లోగా భూ సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం సోమవారం హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర సిఎస్ కె.రామ కృష్ణ రావు లతో కలిసి జాతీయ రహదారుల నిర్మాణం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 6 లైన్ల విస్తరణ, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్ డిండి ఎన్ హెచ్ 764 నాలుగు లైన్ల విస్తరణ, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల విస్తరణ, హైదరాబాద్ మంచిర్యాల కారిడార్ 4 లైన్లో గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనుల అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్.హెచ్ అధికారులు , రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారులకు మొదటి ప్రాధాన్యతగా భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు.ఎన్.హెచ్ 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఈ రొడ్డు పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ భూ బదలాయింపు వేగవంతం చేయాలని, ఆర్డీవో స్థాయి అధికారులకు ప్రత్యేక బాధితులు అప్పగించాలని సీఎం సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులనిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములు గుర్తించి అడవుల పెంపకం పనులు ప్రారంభించాలని, అటవీ శాఖ ద్వారా అవసరమైన అనుమతులు త్వరగా సాధించేందుకు అధికారులుసమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ. శివయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 27 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువత ప్లంబర్ కోర్సు గడువు

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ -22:** సెప్టెంబర్ 27 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ఉచితంగా ప్లంబర్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఎస్.సి.సి.ఎల్, స్కూల్ బిల్డింగ్ , ఎన్టిపిసి గోదావరిఖని ద్వారా నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ యువతకు 90 రోజుల పాటు ప్లంబర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. క్రిస్టియన్ / రోమన్ కాథలిక్ / ఆంగ్లో-ఇండియన్,సంబంధిత తహసిల్దార్ ద్వారా జారీ చేయబడిన బిసి-సి కుల ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జత చేయాలని లేదా బాప్టిస్మ్ సర్టిఫికేట్ తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ రు.10/- ల బాండ్ పేపర్ తో తప్పనిసరిగా ఇవ్వాలని, అభ్యర్థుల వయసు 18 నుండి 45 లోపు ఉండాలని అన్నారు.దరఖాస్తుదారుల తల్లి తండ్రుల సంవత్సర అదాయం రూరల్ లో రూ.1,50,000/- లక్షలు, అర్బన్ లో 2 లక్షలకు మించ కూడదని, 7 వ తరగతి చదివి ఉండాలని, ఆధార్ కార్డు / వోటర్ ఐ.డి. కార్డు తప్పని సరిగా కలిగి ఉండాలని, ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థలలో పైన తెలిపిన ప్లంబర్ కోర్సు లో ఇంతకుముందు శిక్షణ తీసుకొని ఉన్నవారు అర్హులు కారని , ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 9963313318 లేదా 9000294176 నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ అక్రమ వసూళ్ల నుంచి వీధి వ్యాపారులను రక్షించాలి

**.భారతీయ మజ్దూర్ సంఘ్ కరీంనగర్.**

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి):** కరీంనగర్లోని వీధి వ్యాపారుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నటువంటి డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది పైన చర్యలు తీసుకోవాల్సిందిగా భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఆక్రమణలు,అక్రమ కట్టడాలు,అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన డిజాస్టర్ వాహన సిబ్బంది చిరు వ్యాపారులపై దౌర్జన్యం చేస్తూ అక్రమ వసూల్లకు పాల్పడుతున్నారు,దీనివల్ల కరీంనగర్ మున్సిపల్ పరిధిలో చిరు వ్యాపారులకు చిక్కులు



తప్పడం లేదు. సదరు సిబ్బంది వీధి వ్యాపారుల వద్ద నగదు మరియు ఆన్లైన్ పేమెంట్స్ ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నారు.కావున సిబ్బందిపై చర్యలు తీసుకోగలరని మున్సిపల్ కమిషనర్ కి విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రవణ్,తొర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 120 దరఖాస్తుల రాక

**-స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 22 (ప్రజా జ్యోతి):** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికిమొత్తం 120 దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 28, డీఆర్డీఓకు 27, హౌసింగ్ శాఖకు 16, ఎస్డీసీకి 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా పంచాయతీ అధికారికి ఐదు చొప్పున, జిల్లా విద్యాధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారికి నాలుగు చొప్పున, ఎస్పీ ఆఫీస్ కు 3, ఏడీ (ఎస్ ఎల్ ఆర్), జిల్లా పౌర సరఫరాల అధికారి, అటవీ శాఖ, సెస్ కు రెండు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి, సీపీఓ, డీపీఓ, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎల్డీఎం, జీఎం ఇండస్ట్రీస్, ఎంపీడీవో తంగళ్ళపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**:: జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 22:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐఅదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.దుబ్బలపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని సర్వే నెంబర్ 8 గ్రామానికి దూరం కాకుండా సర్వే నెంబర్ 225 లో గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయతీ రాజ్ ఇంజనీర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన సంకేత్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పిచ్చి చెట్లను తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ పట్టణం జవహర్ నగర్ కు చెందిన కీర్తి సరిత తనకు దివ్యాంగుల కోటా క్రింద అటెండర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వార్ధీ సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పన్ను తగ్గింపుతో పేద మధ్యతరగతి జీవితాల్లో మార్పు

**- ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి.. - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 22( ప్రజాజ్యోతి)** మోడీ ప్రభుత్వం నేటి నుంచి అమల్లోకి తీసుకువచ్చిన జీఎస్టీ పన్నుల భారం తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని, వారి జీవితాల్లో మార్పు రానుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.జిఎస్టి పన్నుల తగ్గింపు నేటి నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ శాఖ హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక బజాజ్ షోరూం సందర్శన కార్యక్రమం చేపట్టింది. ఇట్టి ప్రోగ్రాంకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అన్నారు. జీఎస్టీ విషయంలో ఐదు పన్ను స్లాబులను రద్దుచేసి ఒక సరళమైన మూడు అంచల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ముఖ్యంగా నిత్యవసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జీఎస్టీ లో మార్పులు చేపట్టారని వివరించారు. జిఎస్టి సంస్కరణల కారణంగా నవరాత్రుల వేల నేటి నుంచి దేశంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు, సంతోషాలు రానున్నాయన్నారు. ప్రజలకు అనునిత్యం అవసరమయ్యే 99 శాతం వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి మార్చడం జరిగిందని , దీంతో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలగనుందన్నారు.దేశంలోకి చాలా విదేశీ వస్తువులు వచ్చాయని, విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలన్నారు.ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలని, దేశంలో తయారయ్యే వస్తువులను కొనాలని, స్వదేశీ వస్తువుల ను ప్రోత్సహించాలని , అప్పుడే దేశం అభివృద్ధిచెందుతుందన్నారు.మోడీ ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ దిశలో ప్రయాణిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఈదులకంటి రవీందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకటరెడ్డి సీనియర్ నాయకులు గంగిశెట్టి ప్రభాకర్ తిప్ప బత్తిని రాజు యాంసాని శశిధర్ సబ్బని రమేష్ కొడిమ్యాల పవన్ మోతె తిరుపతి కొండల్ రెడ్డి నీలం రవీందర్ తాళ్లపెల్లి దేవేంద్ర ఆవుల సదయ్య పున్నం తాళ్లపల్లి హరీష్ గుర్రం సంతోష్ చల్లూరి శ్రీధర్ యాట రాజేష్ ఖన్నా రావుల పున్నమి చందర్ మర్రి రవీందర్ తాళ్లపల్లి దేవేంద్ర నరేడ్ల చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ర్యాలీ



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు మధ్యాహ్న భోజన కార్మికుల తో ర్యాలీ నిర్వహించారు .గత సంవత్సర కాలం నుండి కోడిగుడ్ల బిల్లులు రాక నిత్యవసరం సరుకుల ధరలు కొండెక్కి కార్మికులకు ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ తమ ఆవేదన వ్యక్తం చేస్తూ తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ సుజాత కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మీ లక్ష్మణ్ మాట్లాడుతూ 24 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమ దోపిడి గురిచేస్తూ, అప్పులపాలు చేస్తూ నెలనెలా బిల్లులు రాక జీతాలు రాక అప్పులతో కుటుంబాలు పోషించుకోవడం జరుగుతుందని బతుకమ్మ పండుగ ,దసరా పండుగ వచ్చినా కానీ బిల్లులు రాక బట్టలు కొనుక్కోవడానికి ,ఇంట్లో నిత్యవసర సరుకులు కొనడానికి చేతిలో చిల్లి గవ్వ లేక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుంది. మోడీ అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలు గడుస్తున్నా మధ్యాహ్న భోజనాన్ని కార్మికుల కు చెల్లించిన జీవితం అక్షరాల 600 మాత్రమే దీంతో వారి కుటుంబాలు ఎలా పోషించుకుంటారని ప్రధానమంత్రి సమాధానం చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనాన్ని ప్రైవేటు పరం చేస్తామని ఆలోచన వెంటనే విరమించుకోవాలని నెల నెల డబ్బులు చెల్లించాలని ఎన్నికల మేనిఫెస్టోలో పదివేల రూపాయలు జీతం ఇస్తానని చెప్పినటువంటి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెనూ ఛార్జీలను పెంచాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల చెల్లించాలని నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సరఫరా చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 20న నుండి సమ్మెకు వెళ్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు. సుప్రీంకోర్టు చెప్పిన దాని ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు,లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన రాస్తారోకాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి ,నరసవ్వ ,జ్యోతి ,కీర్తన ,భాగ్యవా లక్ష్మీ ,పోషవ్వ ,రాజవ్వ నరసవ్వ ,రాజమణి ,సుశీల ,చంద్రకళ ,బాలమణి నరసవ్వ పాల్గొన్నారు.

# ఎలక్షన్‌లు ఎప్పుడు వచ్చినా బీజేపీదే విజయం



**జమ్మికుంట, సెప్టెంబర్22 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బూతు అధ్యక్షుల ప్రక్షాళన కార్యక్రమం ఈనెల 25 తేది నుండి పరిశీలన కార్యక్రమం ఉంటుందని ఎవరైతే పార్టీకి సమయం ఇవ్వని కార్యకర్తలు స్వచ్ఛందంగా తప్పుకొని నూతన కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని అప్పుడే పార్టీ ప్రతిష్ట కోసం పనిచేసిన వారు అవుతారని వారు అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అనేక నిధులు తెప్పించి అభివృద్ధి కార్యక్రమంలో ముందుంటామని అన్నారు. ప్రతి కార్యకర్త కు న్యాయం జరుగుతుందని , అప్పుడే చిట్టి చివరి ప్రజలకు ప్రయోజనాలు చేపడుతాయని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, దొంగల రవి పాల్గొన్నారు..

## బాధితుల సమస్యల పరిష్కారమే
# లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 24 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే**



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి)** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గీతే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# చాణక్య డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు




**జమ్మికుంట, సెప్టెంబర్22 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్ మాట్లాడుతూ మహిళల ఆరాధ్య దైవమైన బతుకమ్మను తీరు తీరు పువ్వులతో అలంకరించి కొలుస్తారని అని పేర్కొన్నారు. అంతేకాకుండా చాణిక్య డిగ్రీ కళాశాలలో ప్రతి పండుగను ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పరశురాం, భాస్కర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య భవన్‌లో బతుకమ్మ వేడుకలు

సుల్తానాబాద్ సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి)



సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో రెండవ రోజు సోమవారం రాత్రి అటుకుల బతుకమ్మ వేడుకలో భాగంగా గులాబి... చామంతి... బంతిపూలతో తయారు చేసిన ఏడున్నర ఫీట్ల బతుకమ్మ అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది.... ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలందరూ కలిసి తయారుచేసిన ఈ బతుకమ్మ ప్రత్యక్ష ఆకర్షణగా నిలిచింది.

## సైబర్ సెక్యూరిటీ పై అవగాహన

**కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి**




కోనరావుపేట: సెప్టెంబర్.22(ప్రజా జ్యోతి)

కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో సైబర్ సెక్యూరిటీ రోడ్డు ప్రమాదాలపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ కే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనాలకు ఇన్సూరెన్స్ ఉండాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వీటిని అతిక్రమిస్తే తమ ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలపై వివరించారు ఇటీవలే బ్యాంకు అధికారుల మని ఆరోగ్య శ్రీ అధికారులమని తెలిపి పలువురు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు బ్యాంకు ఖాతా వివరాలు ఓటీపీలు ఎవరితో పంచుకోవద్దని సూచించారు అలాగే డయల్ 100 పోలీస్ అత్యవసర సర్వీస్ గురించి వివరించారు ప్రజలు విపత్కర సమయాల్లో డయల్ 100 వినియోగించుకోవాలని పోలీసు వ్యవస్థ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు గ్రామాలలో ఏవైనా శాంతిభద్రతలు సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఇందులో ఎవరి మధ్య వర్తిత్వం లేకుండా నేరుగా తమ వద్దకు రావాలని సూచించారు

## నేటి నుంచి ప్రారంభం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



కోనరావుపేట: సెప్టెంబర్.22(ప్రజాజ్యోతి)

నేటి నుంచి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనరావుపేట మండలం లోని పల్లిమక్త గ్రామా%శీ%లో మండపాలు ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శరన్నవరాత్రి ఉత్సవ సందర్భంగా దుర్గ మాత అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువెళ్లి మండపాలలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు

# సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

**నికర లాభాలు రూ.2,360 కోట్లు**

**34శాతం లాభాల వాటా ప్రకటించిన ప్రభుత్వం**

**ఒక్కొక్కరికి సగటున రూ.1,95,610**

**ఒక్కో కాంట్రాక్ట్ కార్మికుడికి రూ.5,500**



**గోదావరిఖని , సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా ప్రకటించింది.సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో సింగరేణి ఉద్యోగులకు 34 శాతం లాభాల వాటా బోనస్ చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.సచివాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి నికర లాభాలను వెల్లడించారు.సింగరేణి గత ఆర్థిక సంవత్సరంలో రూ.6,394 కోట్ల నికర లాభాలు సాధించగా,దీనిలో సింగరేణి చేపట్టే కొత్త ప్రాజెక్టుల కోసం రూ.4,034 కోట్లను కేటాయించామని,మిగిలిన రూ.2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం వాటా అనగా రూ.819 కోట్లను వాటా బోనస్ గా అందజేయనున్నట్లు తెలిపారు.సింగరేణిలోని సుమారు 41,000 మంది కార్మికులకు 34శాతం లాభాల బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.1,95,610 వరకు లభిస్తాయని,గత ఏడాదితో పోల్చితే సగటున ఒక్కో ఉద్యోగికి 4.4 శాతం అదనంగా రూ.8,289 మేర లాభాల బోనస్ లభించనున్నట్లు పేర్కొన్నారు.గత ఏడాది సగటున ఒక్కో కార్మికుడి రూ.1,87,321 లాభాల బోనస్ చెల్లించామని,సింగరేణిలో పనిచేస్తున్న మరో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఈ ఏడాది రూ.5,500 బోనస్ ను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి చరిత్రలో తొలిసారిగా 5,000 రూపాయల బోనస్ ను ప్రజా ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు.తెలంగాణలో గనులన్నీ సింగరేణికి దక్కేలా చూస్తామన్నారు.తెలంగాణలోని బొగ్గు బ్లాకులు అన్ని సింగరేణి సంస్థకే చెందే విధంగా ప్రత్యేక చొరవ చూపనున్నామని,గతంలో ప్రైవేటు వ్యక్తులు వేలంపాట మార్గం ద్వారా కైవసం చేసుకున్న సత్తుపల్లి,కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను కూడా తిరిగి సింగరేణికి అప్పగించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారు.సింగరేణి ప్రైవేటు సంస్థలకు ధీటుగా పనిచేయాలని,ఓపెన్ మార్కెట్లో ఇతరులు తక్కువ ధరకు బొగ్గు అమ్ముతుంటే,సింగరేణి సంస్థ కూడా తక్కువ ధరకే బొగ్గు అమ్మే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.దేశానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి మరింతగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

**సింగరేణి ఇతర రంగాల్లోకి విస్తరించాలి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని ఉపముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు.కీలక ఖనిజ రంగంలో బ్లాకులు చేపట్టి అభివృద్ధిలో ముందుకు సాగాలని,సింగరేణి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు నిధులు అవసరమై ఉంటాయని,సంస్థ సాధించిన నికర లాభాల్లో సుమారు రూ.4,034 కోట్లను కొత్త ప్రాజెక్టుల కోసం కేటాయించామని,సింగరేణి కార్మికులు సంస్థ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

**భవిష్యత్తులో మరిన్ని కొత్త ప్రాజెక్టులు చేపడుతాం**

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సింగరేణి సంస్థ ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రుల సహకారంతో ఒడిశా రాష్ట్రంలో నైని బ్లాకును సాధించిందని,కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించిందని,రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మేరకు త్వరలోనే కొత్త బొగ్గు బ్లాక్ లను వేలం పాట మార్గం ద్వారా సాధిస్తుందన్నారు.సింగరేణి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరెన్నో విస్తరణ ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు సిఐఎండీ వెల్లడించారు. ఉద్యోగుల్లో పని సంస్కృతిని మెరుగు పరచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సింగరేణి యాజమాన్యం లాభాల వాటా బోనస్ ను ప్రకటించిందన్నారు.ఓవిలేకరుల సమావేశంలో ఈ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,గడ్డం వివేక్ వెంకటస్వామి,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాలరావు,షబ్బీర్ అలీ,ఎంపి లు పి.బలరాం నాయక్,రఘురాం రెడ్డి,ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య,సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు,మట్టా రాగమయి,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,గండ్ర సత్యనారాయణ,గడ్డం వినోద్,దానం నాగేందర్,గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్,అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కే.వెంకటేశ్వర్లు,డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం.తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి.వెంకన్న,జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మార్కెటింగ్ టి.శ్రీనివాస్,జనరల్ మేనేజర్ పర్సనల్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ పై దురుసుగా ప్రవర్తించిన బిఆర్ఎస్ నాయకుడు

**జమ్మికుంట, సెప్టెంబర్22 ( ప్రజాజ్యోతి):**

జమ్మికుంట పట్టణంలో ఓ వార్త పత్రిక జర్నలిస్టుగా పనిచేస్తున్న కుమార్ యాదవ్ పై బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలినేని సత్యనారాయణరావు దురుసుగా ప్రవర్తించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది... కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలో అంబులెన్స్ వెళ్తుండగా వాహనానికి మానవత దృక్పథంతో విధిగా దారి ఇవ్వాల్సిన వాహనాలు అడ్డదిడ్డంగా వెళ్తుండగా ఆ వాహనాలని వార్త కోసం వీడియో తీస్తుండగా ఎదురుగా వస్తున్న బిఆర్ఎస్ నాయకుడు మా వీడియో ఎందుకు తీస్తున్నావని కారులో నుండి దిగి వాగ్వివాదం చేసి చేతిలో నుండి మొబైల్ ఫోన్ లాక్కున్నట్లు తెలిపారు. సమాజం పై అవగాహన ఉన్న రాజకీయ నాయకుల లేక



రౌడీలా ప్రవర్తించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల పక్షాన సమస్యలను పరిష్కరించడానికి పనిచేసే జర్నలిస్టులపై ఇలాంటి దాడులకు దిగడం సరికాదని పలువురు పేర్కొన్నారు.. ఎవరైనా జర్నలిస్టులపై అనవసరంగా దాడులకు దిగితే చూస్తూ ఊరుకునేది లేదని జర్నలిస్టు సంఘాలు మద్దతు తెలిపారు..

## మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిగా ఎర్రబెల్లి ఎన్నిక

**-సన్మానించిన యూత్ సభ్యులు**



**జమ్మికుంట, సెప్టెంబర్22 ( ప్రజాజ్యోతి ):** మాడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రబెల్లి సంపత్ రావు ని సోమవారం జమ్మికుంట పట్టణంలో ని యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ నాయకుడు లకిడే రాజు మాట్లాడుతూ జమ్మికుంట ప్రాంతానికి చెందిన సంపత్ రావు ని మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల కోసం ముఖ్యంగా యువతకు అన్ని విధాలుగా అండగా ఉండే సంపత్ రావు జిల్లా అధ్యక్షుడిగా నియమించడం వలన జిల్లాలో కబడ్డీకి పూర్వ వైభవం తీసుకువస్తాడని తెలిపారు. అతని నాయకత్వంలో యువకులు ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారవుతారని రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు గడ్డం శ్రీవర్ష,రేవెల్లిబాలు,హరికృష్ణ,విష్ణు,శ్రీనివాస్,గణేష్, బిజెపి నాయకులు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి, మోడెమ్ రాజు, గర్రెపెల్లి నిరుపమ, బుర్గుపల్లి రాము, రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే తెలంగాణ బతుకమ్మకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు దసరా బతుకమ్మ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు .ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదని ఇరుగుపొరుగు వారితో కలిసి నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఎంతో ఆనందంగా గడుపుతారని అన్నారు దీంతో వారి మధ్య స్నేహ సంబంధాలు బలపడతాయన్నారు. అలాగే ముందస్తు దర్శనం వేడుకలను జమ్మి పూజతో పాటు రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు . పండుగ ఏదైనా పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపేందుకు ఆల్ఫోర్స్ లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం పేర్చిన బతుకమ్మలను మధ్యలో పెట్టి బతుకమ్మ ఆటను మహిళలు, పిల్లలు పాల్గొని సంతోషంగా గడిపారు వారితోపాటు అధినేత నరేందర్ రెడ్డి బతుకమ్మ వేడుకలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు . తీరొక్క పూల తో తయారు చేసిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్**

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం రోజు 11 గంటల ప్రాంతంలో వికలాంగులు ,వృద్ధులు ,ఒంటరి ,మహిళలు సమస్త పెన్షన్ దారులు బీడీ కార్మికులు ,గీత కార్మిక పింఛన్దారులు ,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ గొల్లపల్లి గ్రామపంచాయతీ ముందు ధర్నా చేసి కార్యదర్శి రామకృష్ణకు వినపత్రం వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ, వికలాంగుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ శోభారాణి ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు



అందే సామెల్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకురాలు అంజలి ,సునంద ,నరసయ్య ,బాలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## సంఘవికాసంతోనే దేశాభివృద్ధి

**విశ్వ శాంతికి భారతీయ విలువలే ఆధారం**

**ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ రమణాచారి**

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి ):** సంఘవికాసంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి అన్నారు. కరీంనగర్లోని స్థానిక శిశు మందిర్ లో వారం రోజులపాటు జరుగుతున్న శిక్షావర్గ ప్రారంభ ఉపన్యాస కార్యక్రమంలో డాక్టర్ రమణాచారి మాట్లాడారు. దేశాన్ని మాతృభూమిగా ప్రేమించే స్వయంసేవకులలో అనుశాసనం, దేశభక్తి, సేవాభావం వంటి గుణాల నిర్మాణం ఆర్ఎస్ఎస్ శాఖలో నిర్మాణం జరుగుతుందని వివరించారు. 1925 నుండి సంఘ శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణము జరుగుతుందని ఆయన తెలిపారు. శరీరంలోని ప్రతి కణం శరీర ధారుఢ్యానికి ఏ విధంగా పనిచేస్తాయో, దేశంలోని సామాన్య వ్యక్తులు కూడా దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. భారతదేశ పరమ వైభవం ద్వారానే విశ్వ కళ్యాణం, విశ్వశాంతి సాధ్యపడుతుందని చెప్పారు. శిక్షణకు వచ్చిన స్వయంసేవకులు గ్రామీణ క్షేత్రాలలో సంఘ శాఖల నిర్మాణానికి




కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ సత్యనారాయణ , మల్లోజుల కిషన్ రావు, శిక్షణకు వచ్చిన స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు..

## భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 ( ప్రజాజ్యోతి):** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని, ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకూడదని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డీఎఫ్ఓ బాలామణి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



# వ్యర్థాల పై పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులఅవగాహన

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 22( ప్రజాజ్యోతి):** స్థానిక కరీంనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు గత శనివారం నిర్వహించిన వ్యర్థాలపై అవగాహన కార్యక్రమాలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలుష్యాన్ని నివారించడం, సహజ వనరులను పరిరక్షించడం మరియు నగరంలో వాతావరణ మార్పులను తగ్గించడం ద్వారా ప్రజారోగ్యాన్ని మరియు పర్యావరణాన్ని కాపాడటానికి వ్యర్థాల నిర్వహణ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన తీసుకురావడం ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం యొక్క ప్రధాన లక్ష్యాలు. పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమం ద్వారా వ్యర్థాల నిర్వహణ లో ఆరు భాగాలుగా అంటే చెత్తను తగ్గించడం, మరమ్మతు చేయడం, పునర్వినియోగం చేయడం, రీసైకిల్ చేయడం కుళ్ళిపోవడంపై కూడా దృష్టి సారించారు. ఈవ్యర్థాలు, పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాలు, బయోమెడికల్ వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలు మరియు రసాయన వ్యర్థాలు వంటి వివిధ రకాల వ్యర్థాలను గుర్తించడం మరియు వర్గీకరించడం, వాటిలోని పారవేసే వ్యవస్థ. శ్రీ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో, 9వ తరగతి విద్యార్థులు జి.




అదితి, ఎస్. సాన్విక, మీహా ముబారక్, వి. అమోగ్ సాయి మరియు ఎస్. జయకృష్ణ వ్యర్థాల నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి సామాజిక అవగాహనను తీసుకువచ్చారు. నగరంలో రైల్వేస్టేషన్ , బస్ స్టేషన్ , ఆసుపత్రి వంటి వివిధ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, హనుమంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని, నిఖిత లు పాల్గొన్నారు.

# ఆహార పదార్థాలు విక్రయించేవారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

**రామగుండం కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్**

**గోదావరిఖని , సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** వీధుల్లో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించేవారు పరిశుభ్రత,సురక్షిత విధానాలు పాటించాలని అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. లోక్ కళ్యాణ్ మేళా లో భాగంగా రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం చిరువ్యాపారులకు భారత ఆహార భద్రత,ప్రమాణాల సంస్థ (ఎఫ్ ఎస్ ఎస్ ఎ) రూపొందించిన నియమ,నిబంధనలపై మెప్మా ఆధ్వర్యంలో శిక్షకులు ఈశ్వర భరద్వాజ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ ఆహారం ద్వారా సంక్రమించే అనారోగ్యాలను నివారించడానికి ఎఫ్ ఎస్ ఎస్ ఎ రూపొందించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పని చేసే కార్మికులు శుభ్రతా ప్రమాణాలు పాటించడం,నాణ్యమైన ముడి సరుకులు వినియోగించడం,పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం ఆహార



పదార్థాల విక్రయశాలలకు తప్పనిసరని అన్నారు. వ్యాపార అభివృద్ధి కోసం బ్యాంకుల సహకారంతో వీధి వ్యాపారులకు ఇస్తున్న సబ్సిడీ రుణాలు,క్రెడిట్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,మెప్మా డి ఎం సి మౌనిక,సి ఓ లు ఊర్మిళ,శ్వేత,ప్రియ దర్శిని,శమంత పాల్గొన్నారు.

# కరీంనగర్ రీసైక్లింగ్ గోడౌన్ లో అగ్ని ప్రమాదం

**ఫైర్ సిబ్బందితో కలిసి మంటలు ఆర్పిన సిఐ సృజన్ రెడ్డి**





**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతి:** కరీంనగర్ నగర శివారులో ఆదివారం అర్ధ అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పద్మనగర్ లో గల ఇండస్ట్రియల్ ఏరియాలోని రీసైక్లింగ్ గోడౌన్ లో ఆదివారం అర్ధరాత్రి ప్రాంతంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని ఎగిసిపడ్డాయి,పరిసర ప్రాంత వాసులు అగ్నిమాపక శాఖ అధికారులకు,పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి అక్కడికి చేరుకుని,స్వయంగా ఫైర్ సిబ్బందితో కలిసి మంటలు ఆర్పడానికి రంగం లోకి దిగారు, మంటలు పక్క స్థలాలకు వ్యాపించకుండా అక్కడ ఉన్న ప్లాస్టిక్ సామాన్లు,బ్యాగులు తానే స్వయంగా పక్కన వేశారు. మంటలకు కారణం గోడౌన్లో ఎక్కువ మొత్తంలో ప్లాస్టిక్ వస్తువులు,ప్లాస్టిక్ ముక్కలు నిల్వ చేసి ఉన్నట్లు సమాచారం. ఇవి మంటలు చెలరేగడానికి ప్రధాన కారణమయ్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ పదార్థాలు అత్యంత త్వరగా మంటలు అంటుకునే స్వభావం కలిగి ఉండటంతో నిమిషాల్లోనే మంటలు గోడౌన్ మొత్తాన్ని కమ్మేశాయి. అదృష్టవశాత్తు గోడౌన్లో కార్మికులు లేకపోవడం వల్ల ప్రాణనష్టం సంభవించలేదు. తన ప్రాణాలను సైతం పక్కన పెట్టి మరీ మంటలు అర్పడం అక్కడ ఉన్న ప్రజలు అందరూ సిఐ సృజన్ రెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# సంఘవికాసంతోనే దేశాభివృద్ధి

**విశ్వ శాంతికి భారతీయ విలువలే ఆధారం**

**- ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ రమణాచారి.**



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 22( ప్రజాజ్యోతి):**సంఘవికాసంతోనే దేశాభివృద్ధి సాధ్య మవుతుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి అన్నారు. కరీంనగర్లోని స్థానిక శిశు మందిర్ లో వారం రోజులపాటు జరుగుతున్న శిక్షావర్గ ప్రారంభ ఉపన్యాస కార్యక్రమంలో డాక్టర్ రమణాచారి మాట్లాడారు. దేశాన్ని మాతృభూమిగా ప్రేమించే స్వయంసేవకులలో అనుశాసనం, దేశభక్తి, సేవాభావం వంటి గుణాల నిర్మాణం ఆర్ఎస్ఎస్ శాఖలో నిర్మాణం జరుగుతుందని వివరించారు. 1925 నుండి సంఘ శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణము జరుగుతుందని ఆయన తెలిపారు. శరీరంలోని ప్రతి కణం శరీర ధారుఢ్యానికి ఏ విధంగా పనిచేస్తాయో, దేశంలోని సామాన్య వ్యక్తులు కూడా దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. భారతదేశ పరమ వైభవం ద్వారానే విశ్వ కళ్యాణం, విశ్వశాంతి సాధ్యపడుతుందని చెప్పారు. శిక్షణకు వచ్చిన స్వయంసేవకులు గ్రామీణ క్షేత్రాలలో సంఘ శాఖల నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ సత్యనారాయణ , మల్లోజుల కిషన్ రావు, శిక్షణకు వచ్చిన స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి

# హైదరాబాద్‌లో పురస్కారం

**జమ్మికుంట, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో పనిచేస్తున్న సరిత అనే ఉపాధ్యాయురాలుకి హైదరాబాద్ చెందిన శ్రీ శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఈనెల 25న హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు అందుకొనునట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి బోధన చేయడంతో పాటు వారిని ఉన్నతమైన లక్ష్యాల దిశగా ప్రయాణించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థుల భావి జీవితానికి బంగారు బాటలు వేస్తున్న సరితకు ఈ అవార్డు రావడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తోటి ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు..



# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన సిఐ నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతి:** ఓ వ్యక్తి పోగొట్టుకున్న తన సెల్ ఫోన్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు కనిపెట్టి సోమవారం బాధితులకు అప్పగించారు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 15న జక్కుల సంపత్ అనే వ్యక్తి తన రెడ్మీ నోట్ 9 ప్రో ఫోనును బొమ్మకల్లో పోగొట్టుకోగా రూరల్ పిఎస్ లో ఫిర్యాదు చేశాడు, ఆ ఫోనును సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా నిజామాబాద్ లో ఉన్నట్లు గుర్తించి రికవరీ చేసి సోమవారం బాధితునికి అప్పగించినట్లు సిఐ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు,



## భక్తుల కోలాటలచే వన అమ్మవారి ఊరేగింపు

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి :**జగిత్యాల పట్టణంలో గంజ్ రోడ్ లో వంజరి సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ వనదుర్గ సేవ సమితి వారిచే దసరా నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని పట్టణ పూర వీదుల గుండా ఊరేగింపుగా మహిళలు దాండియా ,విద్యార్థిని విద్యార్థుల నృత్యాలతో అమ్మవారి విగ్రహాన్ని తీసుకు వచ్చి ప్రతిష్ట చేశారు.



## మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

**మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల**




**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 22( ప్రజాజ్యోతి):** తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి గ్రామ స్థాయి నుండి మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కరీంనగర్ లోని వారి క్యాంపు కార్యాలయంలో మున్నూరు కాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంగుల కమలాకర్ సభ్యత్వం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు గంగుల కమలకర్ మాట్లాడుతూ తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచాలని అన్నారు. మారుమూల గ్రామంలో కూడా మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుక వెళ్లే దిశగా ముందుకు సాగలన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూమున్నూరు కాపుల అందరిని సంఘటిత పరిచి ఒక తాటిపైకి తీసుకువెళ్లేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మున్నూరు కాపులందరు సభ్యత్వ నమోదును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగమూర్తి, కార్యదర్శి పూదరి తిరుపతి, సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, నాయకులు మిడిదొడ్డి నవీన్ మరియు మున్నూరుకాపు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

**కొనరావుపేట: సెప్టెంబర్.22(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో స్వస్తు నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఇందులో మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఇందులో బీపీ షుగర్ టీబి క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు ఇతర వ్యాధులు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు డా:సోనీ డా: చిరంజీవి ఏం ఎల్ హెచ్ పి మరియు ఏఎన్ఎం కవిత సూపర్వైజర్ మెర్సీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూకపెల్లి సరస్వతి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం




**జగిత్యాల అర్బన్,సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలోని నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ లో కోలువై ఉన్న సరస్వతి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో భజనలు,హారతి తో దసరా ఉత్సవాలు ప్రాంభించారు. తదుపరి ఆలయంలో హెూమంను నిర్వహించారు హెూమం అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలలో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీవ్రంగా కొట్టిన ఉపాధ్యాయుడు

**- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన**

**-విచక్షణరహితంగా కొట్టడంతో విద్యార్థి శరీరంపై తేలిన వాతలు**



**జగిత్యాల, సెప్టెంబర్ 22,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చోటుచేసుకున్న ఒక దురదృష్టకర ఘటన విద్యా రంగం మొత్తాన్ని కలవరపెడుతోంది. పదవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి హెూమ్ వర్క్ చేయలేదనే కారణంతో గణితశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థి ని ఆఫీస్ గదిలోకి పిలిచి, ఇష్టమొచ్చినట్లు శారీరక శిక్ష విధించారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారి శారీరకంగా, మానసికంగా తీవ్రంగా బాధపడుతున్నాడని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ని ప్రశ్నించగా ఆయన నేను డిఈఓ మీటింగ్లో ఉన్నాను, మీరు ఆసుపత్రిలో చూపించండి, తరువాత నేను మాట్లాడుతాను అని సమాధానం ఇచ్చారు.ఈ సమాధానం తల్లిదండ్రులు, విద్యార్థులకు న్యాయం జరగనిది. ప్రధానోపాధ్యాయుని మొదటి బాధ్యత విద్యార్థి భద్రతను కాపాడటం, బాధ్య ఉపాధ్యాయుడిపై వెంటనే తగిన నివేదిక రూపొందించడం.కానీ ఆ బాధ్యతను విస్మరించి తప్పించుకునే విధంగా స్పందించడం చట్టవిరుద్ధం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21- ఏ ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల మధ్య ప్రతి బాలుడికి ఉచిత, తప్పనిసరి విద్య హక్కు కలదు. ఈ హక్కు కేవలం పాఠశాలలో చదువు మాత్రమే కాదు, భద్రతతో కూడిన విద్యను కూడా నిర్ధారిస్తుంది. రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం %-% 2009 ( ఆర్ టిఈ యాక్ట్, 2009) లోని సెక్షన్ 17 ప్రకారం విద్యార్థులపై ఎటువంటి శారీరక శిక్షలు, మానసిక వేధింపులు పూర్తిగా నిషేధించబడ్డాయి.ఈ నిబంధన ఉల్లంఘన చేయబడితే బాధ్య ఉపాధ్యాయునిపై పరిపాలనా చర్యలతో పాటు చట్టపరమైన శిక్షలు తప్పవు.అదేవిధంగా జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2015 లో కూడా పిల్లలపై హింస, వేధింపులు జరిగితే క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షలు విధించే నిబంధనలు ఉన్నాయి. ఉపాధ్యాయుడు విద్యార్థిని కొట్టడం కేవలం పాఠశాల అంతర్గత క్రమశిక్షణ ఉల్లంఘన మాత్రమే కాదు, అది చట్టపరంగా శిక్షార్హమైన నేరం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు మార్లు స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చి విద్యార్థులపై శారీరక శిక్షలు నిషేధించబడ్డాయని ప్రకటించింది. పాఠశాలలో భయంతో కాకుండా ప్రేమతో చదువుకునే వాతావరణం ఏర్పడటం గురువుల ధర్మం. విద్యార్థి తప్పు చేస్తే దయతో, సహనంతో బోధించడం ఉపాధ్యాయుని కర్తవ్యం. కొట్టడం లేదా వేధించడం విద్యార్థి జీవితాన్ని మలుపుతిప్పే ప్రమాదకర చర్య.ఈ ఘటనపై జిల్లా విద్యాధికారి ( డీఈవో), మండల విద్యాధికారి ( ఎంఈవో) తక్షణమే విచారణ జరిపి, బాధ్య ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రధానోపాధ్యాయుడి నిర్లక్ష్య ధోరణిపై కూడా స్పష్టమైన నివేదిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. విద్యార్థులపై దాడులు జరగకుండా పాఠశాలల్లో కఠిన నియంత్రణ ఉండేలా చర్యలు తీసుకోవడం సమాజం, ప్రభుత్వాల ప్రధాన బాధ్యత.పిల్లలపై హింసను సహించకూడదనే అవగాహన తల్లిదండ్రులలోనూ, సమాజంలోనూ పెరగాలి. ఒక విద్యార్థి హక్కులు ఉల్లంఘించబడితే, అది ఒక్క విద్యార్థి సమస్య కాదు అది సమాజ భవిష్యత్తుపై దెబ్బ. పిల్లలు పాఠశాలలో భయపడకుండా స్వేచ్ఛగా చదువుకోవడం, అభివృద్ధి చెందడం సురక్షితమైన విద్యా వాతావరణంలోనే సాధ్యం.అందువల్ల కట్లకుంట గ్రామంలో జరిగిన ఈ సంఘటనపై అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం జరగాలని సమాజం గట్టిగా కోరుతోంది. విద్యార్థి భద్రతకు విఘాతం కలిగించే ఏ ఉపాధ్యాయుడైనా చట్టపరమైన శిక్షలనుంచి తప్పించుకోలేడనే సందేశం ఈ కేసు ద్వారా స్పష్టంగా వెల్లడి కావాలి.



## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమ లక్ష్యాలను నెరవేర్చాలి

**రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి**



**గోదావరిఖని , సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి) :** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమ లక్ష్యాలను నెరవేర్చాలని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం లింగాపూర్ ఎక్స్ రోడ్డులో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన స్వయంగా చీపురుతో శుభ్రం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల పరిశుభ్రత పై దృష్టి పెట్టామన్నారు.లింగాపూర్ ఎక్స్ రోడ్డు బస్ స్టాప్ పరిసరాలను పరిశుభ్ర పరిచే కార్యక్రమం చేపట్టామన్నారు.అనంతరం వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,వార్డు అధికారులు,జవాన్ల తో పాటు ఎకో వారియర్స్ సంస్థ ప్రతినిధులు శివ కృష్ణ,మహేందర్ పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**జగిత్యాల,సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.




# అష్టలక్ష్మి దేవాలయంలో ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

**గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు**

**కోరుట్ల సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** కోరుట్ల పట్టణంలోని ఆదర్శ్ నగర్ శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ఈ నెల 22 తేదీ నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహించే దసరా నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. పంచామృతాల అభిషేకం కీర్తిని పెంచుతుందన్నారు. అనంతరం శ్రీ సూక్తం లక్ష్మీ హెూమం సముద్రాల శ్రీరామా చార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. ఇట్టి హెూమంలో పాల్గొన్న వారికి వ్యాపార అభివృద్ధి కుటుంబ సమస్యలు మానసిక చింతలు తీరి సుఖసంతోషాలు కలుగుతాయన్నారు. అనంతరం భక్తులకు దర్శనం ఇచ్చేందుకు



స్వామి వారు గరుడ వాహనంపై పట్టణ పురవీధుల గుండా బయల్దేరగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఇల్లెందుల వెంకట్రాములు, పడాల వెంకటేశ్వరరావు, చౌటుకురి అంజయ్య, చిలుక గంగాధర్, భూమయ్య, మహేష్, ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి, యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛోత్సవ్ లో భాగంగా బతుకమ్మ సంబరాలు

**కోరుట్ల సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించి, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహించబడుతుందని, నేను ఈ సంకల్పం నెరవేర్చడానికి ప్రతి సంవత్సరం 100 గంటలు అనగా ప్రతివారం రెండు గంటలు స్వచ్ఛందంగా పనిచేయటానికి కేటాయిస్తాను కాబట్టి పట్టణంలోని యువకులు, స్వచ్ఛంద సేవ సంఘాలు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని దీనిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్,





ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోనెల మహేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం ప్రోగ్రాంలో భాగంగా ఈసీసీఈ డే నిర్వహణ



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 22,(ప్రజా జ్యోతి):** సోమవారం గణేష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం ప్రోగ్రాంలో భాగంగా ఈసిసిఈ డే ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో భాగంగా సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ పిల్లలను ప్రీ స్కూలుకు పంపించడం వలన పిల్లలు మానసికంగా, శారీరకంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారని తెలియజేసినారు. అదేవిధంగా పిల్లలతో కథలు,పాటలు చెప్పించడం జరిగింది. మరియు 0 నుండి మూడు సంవత్సరాలు లోపు పిల్లల ప్రేరణ గురించి తల్లులకు అవగాహన కల్పించినారు. పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హారిక మరియు తల్లులు, కిశోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా సువర్ణ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని దరూర్ కోదండ రామాలయం కల్యాణ వేదిక ఆవరణలో శ్రీ సువర్ణ దుర్గ సేవ సమితి వారి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉదయం భక్తుల భజనలు,హారతి, అనంతరం దుర్గ మాత విగ్రహాన్ని శోభయాత్రగా పట్టణ పుర వీధుల మీదుగా తీసుకెళ్లారు. వేలాదిమంది భక్తులతో శోభయాత్ర కనుల పండుగ లాగా జరిగింది.

## అశోక్ బాటియా జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ

**కోరుట్ల సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** ఇంటర్ నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ చైర్మన్ అశోక్ బాటియా జన్మదిన సందర్భంగా సోమవారం యూనివర్సల్ గ్రూప్ కోరుట్ల వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల యూనివర్సల్ గ్రూప్



చైర్మన్ జగన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తమ కార్పొరేషన్ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.రాజేందర్. ఆల్లె ఆనంద్, సత్యనారాయణ, కరుణాకర్, రమేష్, అక్షయ, సుజిత్ లు పాల్గొన్నారు.

## చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చిన స్వామివారు

**కోరుట్ల సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** కోరుట్ల పట్టణంలోని అతిపురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం చంద్రప్రభ వాహనంపై స్వామి వారు పట్టణ పురవీధుల గుండా బయల్దేరగా, భక్తులు, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అంతకుముందు ఉదయం ఆలయ అర్చకులు బీర్పంది నరసింహాచారి వైదిక నిర్వహణలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, ఆలయ చైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, గొడికె రాములు, కోట గంగాధర్, చిలువేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

